# డే డ్రీమ్స్

స్వీట్ హోమ్‌కి డోర్ నంబర్లు లేవు. ఎంతలా కాస్త్రీ వుందో తేల్చి ఎవరూ గట్టిగా చెప్పలేరు. నేను చిన్నప్పుడు ఒక కొడీలు చెట్టున కాస్తాయనుకునే దాన్ని! మా ఇల్లు స్వీట్ హోమ్ వా యింటికి రండి అని గుండెమీద చెయ్యేసుకు చెప్పకలిగిన ఆడది కాని మగాడు కాని కానిపించలేదు. కనుక స్వీట్ హోములు లేవని కొట్టిపారేద్దామా - కొట్టిపారేస్తే గృహరాక్షసి గృహపిల్లి గృహలక్ష్మి ఆగ్రహిస్తే తట్టుకోవద్దూ ... (పాపము శమించుగాక)

ఏ పేకలోనే మేడకడతా నాయుడు కావా అంటు ఎంకి. అంటే అందికాని మేఘత్తువవాడు కూడ బెడతాడు, కూడ పెట్టినవాడు మేడకడతాడు' అన్నాడో కవిరాక్షసుడు.

కొత్తగా పెళ్ళయి కువకువలాడే నవ దంపతుల పిలిచి మీకు స్వీట్ హోమ్ కావాలా అంటే చాకెట్లతో మా చెలకు ర్యాపర్లతో మా బెల్లపు దిమ్మలతో నూ కట్టిన ఇల్లా మాకక్కర్లేదు. వుయ్ డోంట్ కేర్ - వుయ్‌వాంట్ అట్‌లీస్టు వన్ సింగిల్ రూం విత్ బాత్ అటాచ్‌డ్ అంటారు. సింగిల్ రూం సింగిల్ బెడ్ అంతా వెరీ సింపుల్‌గా వుండాలంటారు. మనవో - యిప్పుడు మనల్ని మొహమాటంపెట్టి ఎవరైనా ఆల్ కాల్ ఆర్ హెవెన్ తీసికెళ్ళినా అక్కడ రుబ్బురోలు ఆవకాయ కత్తిపీట వుందో లేదో అని వెతుక్కుంటాను నేను. యమదూతలుకాని విష్ణు దూతలుకాని మా వీధిగుండా ఎవరింటికి బయల్దేరినా (ప్రాంచి మేలెంచాలి) దారి అడ్డంకొట్టి మామాట బ్రిడ్జికాని రమ్మీ కాని ఆడుదాం రమ్మని పిలుస్తారు. యమదూతలు పెద్ద పెద్ద కోరలూ వాళ్ళూ బయల్దేరి అర్జంటు పనిమీద (ప్రాణం పోతున్నట్టుకాదు వచ్చారనుకోండి మా హీరో వాళ్ళకు క్రికెట్ కామెంటరీపెట్టి మేచ్ అయ్యే దాకా మాట్లాడొద్దంటారు. ఎంతకూ కీళ్ళు రాలేదుకదా అని యం. ధర్మరాజు తనే స్వయంగా దున్నపోతుమీద వస్తే గిస్తే - వాడికి మా వీధిలో విమల రాసిన పోటీనవల తెచ్చి చదివి వినిపిస్తే "మళ్ళీ వస్తా" నని చెప్పి పుంజాలు తెంపుకు పారిపోవలసిందే! బైగాడ్ చెబుతున్నా - (బ్రాందీ మహాత్మాకి జై! అంటూ మా వారు మధ్యప్రదేశ్‌కి వెళ్ళకుండా వుంటే చాలు-) మరతిప్పగానే పంపులోంచి కాఫీ వస్తే మా కిద్దరికీ చాలు, సరిపోతుంది. కరివేపాకు చెట్టున రిబ్బన్లుకాస్తే నేనూ పచ్చిమిరప మొక్కకు బర్కిలీ సిగరెట్లు కాస్తే మావారూ తప్పక సంతోషిస్తాము. దట్సాల్ - మొన్న మొన్న జిలేబీల అడవిలో నేను తప్పిపోయినట్లూ, అప్పుడు మరమరాల వర్షం కురిస్తే అప్పడాల అంబరిల్లా వేసుకుని నేను తిరిగినట్టూ నాకొక కలొచ్చింది. (వ్యాట్ సార్! రాకూడదా ...) ఐస్‌క్రీం నదిమీద బిస్కట్లతో వంతెన కడితే ఎలా వుంటుంది? పటిక బెల్లం పర్వతంమీద మైసూర్ పాక్‌తో మేడ కట్టినట్లుంటుందా? సిల్లీ గరల్ సీడలోనె మేడకడతానంటుందిఎంకి. దాని టెంకిమీద రెండు తగల్నిస్తే బ్రాంది మహాత్మాకి జై అంటూ పరిగెడుతుంది. సుబ్బారావుగారికి తెల్సో తెలియదో కానినాయుడుబావ బ్రాందీ మహాత్ముడే- అడపా తడపా రెండు తగల్నిస్తాడట ప్రేమశాస్త్ర గట్టిపడటానికి. సారా సారము తెలిగినవారికి బ్రాందీ మహాత్ములకి అహింసంటే పడదు. దెడోంట్ కేర్- ఏమండీ గురూ గారూ - ఇండియాకి మగాడు ప్రెసిడెంటయితే రాష్ట్రపతి అంటారుకదా, ఆడది (స్వీట్ హోమ్ నొదిలేసి) ఇండియాకు ప్రెసిడెంటయితే రాష్ట్రి భార్య అంటారా? ప్రతిభార్యా ఒకరికి తల్లి (ఇప్పుడు కానక్కర్లేదు ఫామిలీ ప్లానింగొచ్చాక) ప్రతితల్లీ ఒకరికి భార్య కనుక రాష్ట్రి భార్య అంటే రాష్ట్రి వ్యాప్తంగా కల్లోలంవచ్చే ప్రమాదంవుంది కాబట్టి "రాష్ట్రిమాత" అని అంటారని ఆశిద్దాం. పబుకోపన్మతి దే భగవాన్! రాష్ట్రిమాతకు ప్రధానమంత్రికి కూడా బెల్లపు దిమ్మల స్వీటు హోములు లేవు. పార్లమెంటు ప్రభుత్వ కార్యాలయాలు మినిస్టర్ల కొంపలు అవి నిజంగా హాట్ హాట్ హోమ్స్. హాట్ హోమ్స్‌లో అప్పుడప్పుడు స్వీట్ బెడ్స్ వుంటాయి. స్వీట్ హోమ్స్‌లో హాట్ బెడ్స్ ఏర్పడ్డంకద్దు. పాని కొంపల్ని పూర్వం స్వీట్ హోమ్స్ అనుకొని భ్రమపడి ఇల్లూ ఒళ్ళూ గుల్ల చేసుకొన్నవారి స్టోరీలు చదివాం- సినిమాలు చూశాం, నాటకాలు ఆడాం. నిజంగా మనకు కావలసినవి హాట్ హోమ్స్ కాదు స్వీట్ హోమ్స్ కాదు నార్మల్ హాపీ హోమ్స్. హాపీ హోమ్‌కి స్వీట్ హోం పర్యాయం కాదు.

ఎనుమంటి లక్షణాలు కలిగినకొంప హాపీ హోమనబడును అనగా - హాపీనెస్ (సుఖం) 'ఈపాటి సుకము నేనింత వరకెరగనే' అనిపించేటువంటి సమయాల్లో ఆ కొంప లేదా ఆ చోటు అది చెట్టుక్రిందైనాసరే హాపీ హోమనబడదగు. అదముప్పయిపన్నెండంతస్తుల భవనమైనా సరే—అందులో లోంభయి పదకొండు ఎయిర్ కండిషన్డు గదులున్నా సరే, గదిలో సముద్రమంత బెడ్డున్నా, మాటనొక్కితే చంద్రుడు వెలిగినా, మనుషుల మనసులలో అన్సార్క్ అఫేకు (జ్యోతి) వెలక్కపోతే వాళ్ళబ్రతుక్కి 'సంతులలో వందులవల' కొడిగట్టిన దీపంలాగుంటుంది. అనువంటి జంపతులు హాపీ హోమ్‌లు కట్టజాలరు. దెకాంట్—

**పురాణం సీత**

సుఖానికి మనం ఇచ్చే డెఫినిషన్ అవగా నిర్వచనాన్నిబట్టి మన హాపీ హోమ్ యీవాళ లబ్బీపేటలోవుంటే రేపు సూర్యారావుపేట ఎల్లుండి సత్యనారాయణపురం ఆపైన కృష్ణలంకలోనో వుంటుంది.

ఆడదానికి జీవితమంటే అప్పడాలూ ఒడియాలూ కంది పచ్చడి రుబ్బుకోడం మొగుడూ పిల్లలూ చేంతాడూ చీపురు కట్టా యింతేగా — ఏమ్మే ప్యాసయినా ఫస్టుక్లాసులో ఫేలయినా వురుడోనుకోక తప్పదు మొగుడితో కాపురం చేయక తప్పదు. (స్వీట్ హోం కాకపోయినా) ఎఫెక్ట్స్ ఫేడయాక వెలిసిపోయిన చీర కట్టుకు యింట్లో తిరిగినట్లు మగాడితో ఆడది ఆతడాన్తో మగాడూ కాపురం చేయాల్సి. ఆ వెనక్కాల తైతెక్కలాడే పొసైటీని, పొసైటీలోని శక్తుల్ని గమనించకుండా బెల్లపు దిమ్మలతో స్వీట్ హోమ్స్ కట్టి మధురమైన జీవితాల్ని వూహించుకుని ఆ తప్పాచెప్పి రంజింపచేయాలనే మన సత్వాన్ని ఐ హేట్ వెరి మచ్. ది నీ జాల్ ప లా య నిజం — ఊహా ప్రేయసులు ఊహా ప్రియులు ఊహా ముఠాలు ఎక్కువైనకొద్దీ జనం థంజన్‌లో లివింగైనా డ్రీం డ్రీమ్సు ఈ డ్రీమర్సు ఆల్ ఆర్ట్సుని రైటింగు పెట్ సెక్రటాలను కంపు కంపు చేసేస్తారు. చూడండి పత్తుగిన్నలో మజ్జిగపోసి మర్చిపోయినట్లు జీవితం కంపెత్తి పోతూంటే కథానాయకి రెండు జడల్నూ వగైరా వగైరాల్ను చూపించి పాఠకుని ప్రేక్షకుని ఫూల్స్ చేయడం నాస్టీ అటారమైపోయిందిమన కంట్రీలో. చంటిపిల్లకి కడుపు నొప్పిగావుంటే సుఖంగా మోషనయితే చాలు అది అడుకుంటుంది. తాతయ్యకు మట్ట మాటిమాటికి అరకుండా తెగిగితే గుప్పు గుప్పుమంటూ సైరంజన్లా బాగవస్తే సుఖంగా వుంటుంది. తమ్ముడికి యిరవై పంథొమ్మిదుల్దాకా ఎక్కాలు వస్తే బాగుంటుంది. అత్తయ్యకు కట్టెలు పొడిగావుండి మంట బాగా మండితే సంతోషిస్తుంది. అప్పలనరసమ్మకు అంట్లు మాడకుండా వుంటే హాయిగా తోమేస్తుంది, మా అంకుల్కి ఫస్టుతారీకు వారానికోమాటు వస్తే బావుంటుంది, డాక్టర్లకి రోజూ పేషంట్లువస్తే నిత్య పంటగా వుంటుంది. పేషంట్లకు డాక్టర్ల మొహం చూడకుండావుంటే బాగుంటుంది. ఈ బాగోగులు సుఖదుఃఖాలూ ఎవరివి వారివే —

"నీ దుఃఖం నీదే–నా సుఖం నాదే" అనే మెంటాలిటీని పీకపిసికి చంపెయ్యాలి. గొప్పవారి వినయం అహ్లాదకరమ్‌గాని కొద్దివారి అహంకారం చెడ్డ అగ్ని ప్రమాదకరం — అజ్ఞానులలోని అహంకారాన్ని తరిమి తరిమి కొట్టాలి– (పిచ్చి కుక్కని తరిమి తరిమి కొట్టినట్లు) ఎందుకొచ్చింది లెస్తురూ, మనవేమన్నా శానిటరీ డిపార్టుమెంటూ, పిచ్చాసుపత్రి ఉద్యోగులమా అనుంకుంటే — సరే "లోకములో యొకడుండును: వానిబిచ్చి వాని కానందము" అని కవిసమ్రాట్టుగారి ఫక్కీలో — వాడి కర్మ వాడే అనుభవిస్తాడు. చేసుకున్న వారికి చేసుకున్నంత అని వూరుకున్నంత వుత్తమం లేదు.

ఆ రోజుల్లో నేను పకోడీలు చెట్టున కాస్తా యనుకునేదాన్ని! ఇప్పుడు నాకు డేడ్రీమ్స్ రావు. పకోడీలు సెనగపిండితో చేస్తారనీ ఉల్లిపాయలు పచ్చిమిరపకాయలూ బాణలినిండా మరిగిన 'నూనె' కావాలని నాకు యిప్పుడు తెలుసు. నూనె ఖరీదు కుంపట్లో కణకణలాడే బొగ్గుల్లా మండిపోతోందనీ తెలుసు. ఇంట్లోకి పాం ప్రవేశించినట్లు జీవితంలోకి భయం సర్‌సరా— సర్‌సరా చొచ్చుకువస్తోందనీ తెలుసు. పురుషోత్తముడు జీతపురాళ్ళను తెచ్చి పడెయ్యడానికి గిలగిలా కొట్టుకుంటున్నాడనికూడా తెలుసు.

ఇప్పుడు పటిక బెల్లపు పర్వతంమీద మైసూర్‌పాక్ ఇటికల్తో మేడ కట్టలేను. ఐస్‌క్రీం నదిమీద బిస్కట్లతో వంతెనా కట్టలేను. జిలేబీల అడవిలో మరమరాల తుపాను వస్తే — అదేమో నాకు తెలీదు. మావారు వానలో కాస్త తడిసొస్తేచాలు తుమ్ములొస్తాయనీ జలుబు పదిలంఖణాల పెట్టనీ తెగగోల చేస్తాను. మా ఇల్లు స్వీటు హోం కాదు. మావారు చాలా యాంగ్రీ ఆబ్సెంట్ మైండెండ్ పరమ వేదాంతిక టైప్— వుయ్ క్వారల్, వుయ్ షవుట్ అట్ టైమ్స్! కాని ఎవరి గొడవ వారిది — వుయ్ మైండ్ అవర్ ఓన్ బిజినెస్. వుయ్ డోంట్ కేర్! మా జీవితంలో సుఖమయమైన క్షణాలు లేవనీ యికముందు వుండబోవనీ మేం అనుకోవటంలేదు. కాని స్వీట్ హోములు ఏ టైపు బి టైపు సి టైపులో కడ్తారన్నా నేను నమ్మలేను. అసలా బ్లూప్రింట్ నే నొప్పుకోను. హాపీ హోమ్సే అన్ హాపీ హోమ్స్ మరియు చెడగా చెడగా కావరములు కావు. శ్రీరాముడిది స్వీట్ హోమ్ కాదు. శ్రీకృష్ణుడిదంతకంటె కాదు. మేనకా విశ్వామిత్రులదీ కాదు. శకుంతలా దుష్యంతులది అసలే అది కాదు. పోనీ గాంధీ, జవహర్లాల్, లాల్ బహదూర్, ఇందిరాగాంధీ వీరెవరికీ స్వీట్ హోమ్స్ సప్లయి కాలేదు. అంటే యిది శుద్ధ దగాకోరు దండగ బిజినెస్సన్న మాట. ఈ చతురంబోధి పరీత భూవలయంలో లైలా మజ్నూకి రోమియో జూలియట్లకి దేవదాసు పార్వతులకి దొరకని స్వీట్ హోమ్ సుందరీ సుబ్బారావులకు దొరుకుతుందని ఎవరేనా ఆశపెడితే, తేకిట్ యీజీ — వాళ్ళ కళ్ళల్లోనే ఆశకురుపులు లేస్తాయి. ఈ ఎర్రనే ప్లానెట్టే ఒక అన్ హాపీ హాట్ హోమ్ ఫరాలా ఫజ్!!!

●●●